

# వివేక వాహిని

(వివేకానందుని భావాలు మీ అందరికీ చేర్చే ప్రచార వాహనం)



## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

'యువకుల్లారా! నా ఆశలన్నీ మీపైనే. భావి భారత భాగ్యోదయం మీ భుజస్కంధాలపైనే వున్నది.' అని స్వామి వివేకానంద దేశ యువతకు పిలుపునిచ్చారు. ఆయన ఒక అసమాన దేశభక్తుడు, ప్రపంచపౌరుడు, నాటికీ, నేటికి, ఏనాటికీ ఆయన యువతకు స్ఫూర్తిప్రదాత, ఆదర్శ ప్రాయుడు, చిరస్మరణీయుడు. కనుకనే ఆయన జన్మదినమైన జనవరి 12ను – 'జాతీయ యువజన దినోత్సవం'గా భారత ప్రభుత్వం ప్రకటించింది. బాంబులకన్నా భావాలు శక్తివంతమైనవి. మంచి విత్తనాల్లాంటివి మంచి భావాలు. అవి పదిమందికి అందాలి. స్వామి వివేకానందుని భావాలు నేటి సమాజానికి కారుచీకటిలో కాంతి రేఖలు. 'మానవత్వం గల మనుష్యుల నిర్మాణం', ఆ తరువాత 'లోనున్న దివ్యత్వపు వెలుగును కనుగొనడం' స్వామి వివేకానందుని సందేశసారం.

## వివేకవాహిని – ఆశయం

ఆధునిక ప్రచార సాధనాల సాయంతో చిత్ర ప్రదర్శనలు, రామకృష్ణ మిషన్ స్వామీజీలచే ప్రసంగాలు, వివేకానంద సాహిత్య ప్రదర్శన మున్నగు అంశాల ద్వారా వ్యక్తిత్వ వికాసం, శీల నిర్మాణం, సద్విలువలు, సామాజిక స్పృహ, జాతీయ సమైక్యత మున్నగు ఉన్నత అంశాలు వివేకానందుని భావాలకనుగుణంగా అన్వయిస్తూ, ఆయా సంస్థలు సందర్శించి విద్యార్థి లోకానికి అందించాలన్నదే **'వివేక వాహిని'** ఆశయం.

## 'వివేక వాహిని'ని ఆహ్వానించాలంటే...

ఎవ్వరైనా **'వివేక వాహిని'**ని ఆహ్వానించవచ్చు. ఒక రోజులో ఉదయం (10–12.30 గం॥) ఒక విద్యా సంస్థ, మధ్యాహ్నం (2–4.00 గం॥) ఇంకొక విద్యా సంస్థ, రాత్రి (6.30 – 8.30 గం॥) ఒక అనువైన చోట బహిరంగ సభ ఏర్పాటు చేసుకోవాలి. ఈ విధంగా ఎన్నిరోజులకు వీలైతే అన్ని రోజులకు ఆయా విద్యా సంస్థల / నిర్వాహకుల అనుమతితో కార్యక్రమాన్ని రూపొందించాలి. మీకు / వారికి అనువైన తేదీలు కనీసం రెండు నెలల ముందుగా మాతో సంప్రదించి నిర్ణయించుకోవాలి.

---

## రామకృష్ణ మిషన్, విజయవాడ

ఆశ్రమం: రామకృష్ణ మిషన్ రోడ్, సీతానగరం - 522 501, గుంటూరు జిల్లా. ఫోన్: 08645-272248
సిటీ సెంటర్: గాంధీనగర్, విజయవాడ - 520 003. ఫోన్: 0866 - 2570799
E-mail: rkmvijay@gmail.com Website: rkmissionvijayawada.org

# వివేకవాహిని విజయభేరి



## 2007 జనవరి 12న ప్రారంభమైన ఈ 'వివేక వాహిని' ఇంతవరకూ (1 నవంబర్ 2007) సందర్శించిన విద్యా సంస్థలు, వాటి వివరాలు

మద్దిపాడు: ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, చీమకుర్తి: ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల (బాలికలు), ఒంగోలు: Q.I.S. ఇంజనీరింగ్ కళాశాల, కొత్తపట్నం: Z.P. ఉన్నత పాఠశాల, ప్రైవేట్ జూనియర్ కళాశాల, ఈతముక్కల: Z.P. ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సింగరాయకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, పండిట్ నెహ్రూ డిగ్రీ కళాశాల, టంగుటూరు: జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, గణపవరం: ఉన్నత పాఠశాల, పెదగొల్లపాలెం: ఉన్నత పాఠశాల, చింతాయపాలెం: Z.P. ఉన్నత పాఠశాల, పేరలి: ఉన్నత పాఠశాల, యాజలి: ఉన్నత పాఠశాల, కర్లపాలెం: రామకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల, ఖమ్మం: D.R.S డిగ్రీ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, S.S.R.J. ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, జ్యోతి బాల మందిర్ విద్యాలయం, బిఆర్. అంబేద్కర్ మహిళా కళాశాల, నిర్మల్ హృదయ్ ఉన్నత పాఠశాల, స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాల, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, శారదా ఇంజనీరింగ్ కళాశాల, S.N. మూర్తి పాలిటెక్నిక్ కళాశాల, బేబీమూన్ ఉన్నత పాఠశాల, గౌతమ్ డిగ్రీ కళాశాల, త్రివేణి టాలెంట్ స్కూల్, న్యూవేవ్ జూనియర్ కళాశాల, బేబీమూన్ జూనియర్ కళాశాల, వివేకానంద ఉన్నత పాఠశాల, కర్నూల్: నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల, ఎస్.టి. బాలికల హాస్టల్, మాణిక్ జూనియర్ కళాశాల, మరియు ఉన్నత పాఠశాల, వర్ధ ఉన్నత పాఠశాల, శాంతి నికేతన్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, శంకర డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల, శ్రీ రాఘవేంద్ర విద్యా సదనం, ప్రభుత్వ జూనియర్ కళాశాల (తిమ్మయ్య కళాశాల), లోకుమూడి: విజ్ఞాన్ డిగ్రీ కళాశాల, వికాస్ డిగ్రీ కళాశాల, కైకలూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, భుజబలపట్నం: Z.P. ఉన్నత పాఠశాల, దొడ్డిపట్ల: Z.P. ఉన్నత పాఠశాల, తాడినాడ: Z.P. ఉన్నత పాఠశాల, ఆరుతెగలపాడు: Z.P. ఉన్నత పాఠశాల, పూళ్ల: ప్రజ్ఞ పబ్లిక్ స్కూల్, చైతన్య పబ్లిక్ స్కూల్, Z.P. ఉన్నత పాఠశాల, తాడేపల్లి గూడెం: కింబర్లి పబ్లిక్ స్కూల్, భారతీయ విద్యా భవన్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్, 3 Z.P. ఉన్నత పాఠశాలలు, శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల, మహతి పబ్లిక్ స్కూల్, ఉండ్రాజవరం: Z.P. ఉన్నత పాఠశాల, తాడిపర్రు: Z.P. ఉన్నత పాఠశాల, తణుకు: Z.P. ఉన్నత పాఠశాల, S.K.S.D. మహిళా డిగ్రీ కళాశాల, ఎస్.సి.వి.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వేల్పూరు: Z.P. ఉన్నత పాఠశాల, దావాజీగూడెం: S.M.J.R. Z.P. ఉన్నత పాఠశాల, గన్నవరం: S.V.A. Z.P.P. బాలికోన్నత పాఠశాల, నర్సాపురం: శ్రీ Y.N. కళాశాల, స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ, పాలకొల్లు: సబిత మహిళా కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, మాచర్ల: Z.P. బాలకోన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల, నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల, S.K.B.R. డిగ్రీ కళాశాల, పలనాడు జూనియర్ కళాశాల.

| | | | |
|---|---|---|---|
| సందర్శించిన గ్రామాలు | 32 | లఘు చిత్ర ప్రదర్శనలు | 101 |
| ఆహ్వానించిన విద్యా సంస్థల సంఖ్య | 79 | బహిరంగ సభలు / సత్సంగములు | 32 |
| స్వామీజీల ప్రసంగాలు | 108 | లబ్ధిపొందిన వారి సంఖ్య | 44,800 |

## ఆహ్వానించే వారు చేయవలసిన ఏర్పాట్లు

- దారి ఖర్చులు/రుసుములు ఏమీ ఇవ్వవలసిన పనిలేదు.
  'వివేక వాహిని'తో వచ్చే కార్యకర్తలకు వసతి, భోజనాలు మాత్రం ఏర్పాటు చేయాలి.
- విద్యార్థులందరూ సభలో కూర్చొని వినడానికి, చిత్ర ప్రదర్శన చూడడానికి అనువుగా పరిశుభ్రమైన, విశాలమైన స్థలం ఏర్పాటు చేయాలి.
- విద్యుచ్ఛక్తి ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో మా జెనరేటర్ వాడతాం.
- మీటింగుకి కావలసిన కుర్చీలు ముప్పగునవి ఏర్పాటు చేయాలి.
- మైకు, స్పీకర్లు, ప్రొజెక్టరు, స్క్రీను మొదలైనవన్నీ మాతోనే ఉంటాయి.
- రేడియో, టి.వి., మైకు, కరపత్రాలు, దినపత్రికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. అప్పుడే బహిరంగ సభ జయప్రదమౌతుంది.
- ఇద్దరు స్థానిక కార్యకర్తలను మాకు అందుబాటులో ఉంచాలి.
- ముఖ్యంగా పుస్తకాలు అమ్మకానికి లభిస్తాయన్న విషయం ముందుగా విద్యార్థులకు తెలియజేయాలి.

ఈ సదవకాశాన్ని అందరూ
సద్వినియోగపరచుకోవాలని మా విజ్ఞప్తి.

భగవత్సేవలో
**స్వామి శశికాంతానంద**
కార్యదర్శి

మిగతా వివరాలకు తొలి పేజీలో వున్న మా చిరునామాకు వ్రాసిగాని లేదా ఫోను ద్వారాగాని సంప్రదించండి.
ఈ పవిత్ర కార్యక్రమ నిర్వహణకు మీరిచ్చే విరాళాలు కృతజ్ఞతతో స్వీకరించబడును. మీ విరాళాలకు సెక్షన్ 80జి క్రింద ఆదాయపు పన్ను మినహాయింపు కలదు.
మీ విరాళాలను డ్రాఫ్టు / చెక్కు రూపంలో "రామకృష్ణ మిషన్, విజయవాడ" పేరిట తీసి తొలిపేజీలో వున్న మా చిరునామాకు పంపమనవి.